# మ్యానిఫెస్టోతో బేజారవుతున్న ప్రతిపక్షాలు

- అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం ప్రణాళిక
- మళ్లీ కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని
- ఎర్రగుంటపల్లి లో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం

ధర్మారం, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు బేజారవుతున్నారని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని ఎద్దేవా చేశారు. సోమవారం మండలంలోని ఎర్రగుంటపల్లిలో గల మహేశ్వర ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు మేలు చేసేలా ఉందని, ప్రజల్లో భారీ స్పందన వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. దీంతో ప్రతిపక్షాలకు ప్రజల్లో తిరిగి ప్రచారం చేసుకునే అంశమే లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. కాగా కాంగ్రెస్‌లో టికెట్లు అమ్ముకుంటున్నారని, ఆ పార్టీ నేతలే బహిర్గతం చేయడంతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పే మాటలను సొంత పార్టీ నాయకులే నమ్మని పరిస్థితి ఉందన్నారు. రేవంత్‌రెడ్డి తీరుతో ప్రజల్లో ఆ పార్టీ చులకనైందని విమర్శించారు. ఇక బీజేపీ అతీగతి లేని పార్టీ అని, దానిని తెలంగాణ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, జడ్పీ మాజీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు నక్కకు, నాగలోకానికి ఉన్న తేడా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజాక్షేత్రంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి ప్రజాబంధుగా ప్రఖ్యాతి ఉన్న ఈశ్వర్‌ను విమర్శించే నైతిక హక్కు లక్షణ్‌కుమార్‌కు లేదని విమర్శించారు. నిత్యం ప్రజల బాగోగులు ఆలోచించే గొప్ప నేతగా, ధర్మపురి ధర్మరాజుగా ఈశ్వర్‌కు పేరుందని ఎంపీ వెంకటేష్ నేతకాని కొనియాడారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఈశ్వర్ భారీ మెజార్టీతో విజయం సాధించి, సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఉప ముఖ్యమంత్రి పదవిని పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రాత్రింబవళ్లు సైనికుల్లాగా పనిచేసి ఎమ్మెల్యేగా ఈశ్వర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, మంత్రి ఈశ్వర్ తనయ నందిని, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఆర్‌బీఎస్ మండల కో-ఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యుడు రామారావు, జిల్లా, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ సలామొద్దీన్, ఎండీ రఫి, ప్యాక్స్ వైస్ చైర్మన్లు పసునూటి శ్రీనివాస్, సామంతుల రాజమల్లు, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు పూస్కూరు జితేందర్‌రావు, మిట్ట తిరుపతి, పార్టీ అనుబంధ మండలాధ్యక్షులు గుజ్జేటి కనకలక్ష్మి, మంద శ్రీనివాస్, ఎండీ హఫీజ్, దేవి నళినీకాంత్, అజ్మీరా మల్లేశం, నందాల మల్లేశం, భారత స్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు

# బీఆర్ఎస్ హయాంలోనే పెద్దపల్లి అభివృద్ధి

- బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షం, పాలకపక్షం అంటూ బేధాలు లేవు
- మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి
- 19వ వార్డులో ఇంటింటా ప్రచారం

పెద్దపల్లి, అక్టోబర్ 19: భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెద్దపల్లి పట్టణాన్ని నలు దిక్కులా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షం, పాలకపక్షం అంటూ బేధాలు లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కేసీఆర్ సర్కారు మరో సారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతిపక్ష నాయకుల, కార్యకర్తల ఇళ్లలోకి వెళ్లి బీఆర్ఎస్ సర్కారు, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ మ్యానిపెస్టోపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. కాంగ్రెస్ నాయకుడు మస్రత్ ఇంట్లోకి వెళ్లి, తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చేసిన, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించి ఓటు అభ్యర్థించారు. ఓ వృద్ధురాలు మున్సిపల్ చైర్‌పర్సన్‌కు దండం పెడుతూ...'కేసీఆర్ దయతో నాకు పింఛన్ వస్తుంది.. మీరూ, సారూ చల్లగా ఉండాలి' అని దీవించింది. మరి నీ ఓటు ఎవరికి వేస్తావంటే... కారు గుర్తుకు ఓటు వేస్తానని వృద్ధురాలు చెప్పింది. ప్రచారంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడారు. గతంలో అంబేద్కర్ కాలనీ ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉంది? అని ఆలోచించాలన్నారు. అభివృద్ధి మీ కండ్ల ముందే కనబడుతుందన్నారు. కాంగ్రెసోళ్లు మాటలతో పబ్బం గడుపుతారని, కానీ బీఆర్ఎస్ చేతల ప్రభుత్వమని చెప్పారు. ఎటువంటి తారతమ్యం లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడంలో ఎమ్మెల్యే దాసరి ముందుంటారని పేర్కొన్నారు. మీ ఆశీస్సులతో దాసరి మనోహర్‌రెడ్డి మూడోసారి కూడా గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని పొందుతారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్లు, నాయకులు మొబిన్, బెక్కం అంజమ్మ, బెక్కం ప్రశాంత్, శ్రీధర్, భిక్షపతి, గాదె మాధవి, పూదరి చంద్రశేఖర్, సునీల్, శ్రీకాంత్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి: మున్సిపల్ చైర్‌పర్సన్ మమతకు దండం పెడుతున్న వృద్ధురాలు

# మొనగాడికి, మోసగాళ్లకు మధ్య పోటీ

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు విశేష స్పందన
- కాంగ్రెసోళ్లకు మరోసారి భంగపాటు తప్పదు
- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం



పెద్దపల్లి: ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మంగళ హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ

పెద్దపల్లి, అక్టోబర్ 16: గులాబీ అధినేత, సీఎం కేసీఆర్ మొనగాడికి, కాంగ్రెస్ పార్టీ మోసగాళ్ల మధ్య అసెంబ్లీ ఎన్నికల పోటీ జరుగుతున్నదని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రజాభిమానం చూరగొన్న సీఎం కేసీఆర్‌ను ఓడించే మొనగాడు లేడని, కాంగ్రెసోళ్లకు రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడంతో ప్రతిపక్షాల నాయకులు ఏమీ మాట్లాడాలో తెలియని దయనీయ స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాతపల్లిలో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన, చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. 'గతంలో చివరి ఆయకట్టు కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాలకు సాగునీరుందా? ఇప్పుడు రెండు పంటలకు పుష్కలంగా నీరు అందుతుందా? లేదా?' అని ఆలోచన చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ఎస్సారెస్పీ డీ -83, డీ -86 కాలువల ద్వారా నియోజకవర్గంలోని చివరి ఆయకట్టుకు సాగునీరందేది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో తాగు, సాగు నీరు, కరెంట్‌కు గోస పడ్డ రోజులు మర్చిపోదామా? అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా కరెంట్ నడిజాం రాత్రి వచ్చేదని వాపోయారు. అప్పుడు బాయికాడికి వెళ్లి మోటర్ ఆన్‌చేసి నిద్రహారాలు మాని, కొద్ది పాటి పంటకు తడిపెట్టిన విషయాన్ని మర్చిపోదామా? అని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం ద్వారా రెండు పంటలు పండి పెద్దపల్లి నియోజకవర్గం అన్నపూర్ణగా విరాజిల్లుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 15న సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో మరోసారి రైతు, మహిళ, నిరుపేదల పక్షపాతి అని నిరూపితమైందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు బంధు ద్వారా ప్రతి ఏటా ఎకరానికి ₹16,000, అర్హులైన మహిళలకు నెలకు ₹3000 భృతి అందిస్తామన్నారు. తెల్లకార్డు గల ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందించడంతో పాటు రైతుబీమా తరహాలో 'కేసీఆర్ బీమా ప్రతి ఇంటికీ ధీమా' అందిస్తామని చెప్పడం గొప్ప నిర్ణయమన్నారు. నట్టింట్లో మంట పుట్టిస్తున్న గ్యాస్ సిలిండర్ ₹400కే అందించడం ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆసరా పింఛన్‌ను దశల వారీగా ₹5016, దివ్యాంగులకు ₹6016 దాకా పెంచుతామని సీఎం కేసీఆర్ ప్రకటించారని చెప్పారు. కాంగ్రెసోళ్లు ఇచ్చే దొంగ హామీలను నమ్మవద్దని సూచించారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 10, 11, 19 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణాభివృద్ధి, సబ్బండ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఓదెల మండలం ఇందుర్తి, జూలపల్లి మండలం వెంకట్రావ్‌పల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించి, మనోహర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. పెద్దపల్లి, జూలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు.

## గ్యారెంటీ లేని కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్16: గ్యారెంటీ లేని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేయడానికి వస్తుందని, ప్రజలెవ్వరూ మోసపూరిత కాంగ్రెస్‌ను నమ్మవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాత్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, మహిళలు డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. బొట్టుపెట్టి మంగళహారతులతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సర్కారును ఆదరించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కాగా కిష్టంపేట మాజీ సర్పంచ్ పల్లేర్ల వనిత భర్త తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా రూ.10 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, సర్పంచులు నాగార్జునరావు, తిరుపతిరెడ్డి, శ్యాం, దాసరి నవలోక, ఎంపీటీసీ కౌసల్య, విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ దేవయ్య పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

మీర్జంపేటలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువత బీఆర్ఎస్ కృషి కోసం పనిచేయాలన్నారు.

# చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- రామగుండం 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షం
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చందర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోల్‌సిటీ, అక్టోబర్ 16: తెలంగాణ ప్రజల దశ, దిశ మార్చేలా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారని, ఆయన అభివృద్ధి దూత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని రామగుండం నగర పాలక సంస్థ 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ అన్నారు. సకలజనులకు ఆమోదయోగ్యమైన మ్యానిఫెస్టోను రూపొందించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఆ డివిజన్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రగతి లక్ష్యంగా సీఎం కేసీఆర్ దూరదృష్టితో మ్యానిఫెస్టో తయారు చేశారన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం శిరోధార్యమన్నారు. ఇప్పటివరకు పదేళ్లలో తెలంగాణలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించారని, కొత్త పథకాలతో తెలంగాణ ప్రజల స్థితిగతులను పూర్తిగా మార్చబోతున్నాడని ఆకాంక్షించారు. సౌభాగ్య లక్ష్మి పథకం మహిళలకు ఒక వరమని, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం అన్ని కుటుంబాలకు ఆసరాగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని సకల జనుల అభివృద్ధి, మేలు కోసమే ఈ మ్యానిఫెస్టో అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యేగా రెండోసారి కోరుకంటి చందర్‌కు ఓటు వేసి సీఎం కేసీఆర్ రుణం తీర్చుకుందామన్నారు. అనంతరం ఆ డివిజన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టో ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ బుషేంద్రం, మైస రమేశ్, గడ్డం మల్లేశ్, ముల్కల రవి, సంపత్, సుభద్ర, శ్రీలత, సాయిశ్రీ, భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, వరలక్ష్మి, మంగ, మమత, నాయకులు పాల్గొన్నారు.